# SV COLLEGE OF ENGINEERING

Karakambadi Road, Tirupati - 517 507, A.P.

## Department of Information Technology




# JNTUA GOLD MEDALIST

# P.SRAVANI -14BF1A1235

A Proud Accomplishment, We are proud to share that P.Sravani, Department of Information & Technology, 2014 -18 batch is announced as a Gold Medalist by JNTUA, ANANTHAPURAMU for her Academic Excellence. Well done on making us proud. Your accomplisment is indeed no means feat. Academic success is a difficult thing to achieve as it requires not only hardwork and talent but also a lot of expertise, smartness and dedication.

**SV COLLEGES Congratulates P.Sravani for her fabulous victory**


TECHNOLOGICAL
ANANTHAPURAMU


ANANT

అధికారుల సమన్వయంతో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఎస్వీసీఈ విద్యార్థినికి బంగారు పతకం

యూనివర్సిటీ క్యాంపస్ : తిరుపతిలో కరకంబాడి రోడ్డులోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పూర్తిచేసిన పి.శ్రావణికి బంగారు పతకం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం అనంతపురంలోని జేఎన్‌టీయూలో నిర్వహించిన స్నాతకోత్సవంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. 2017–18 విద్యాసంవత్సరానికి ఆమె టాపర్‌గా నిలిచి బంగారు పతకానికి ఎంపికైందన్నారు. శ్రావణిని కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ అంబవరం ప్రకాష్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కల్పలతారెడ్డి అభినందించారు.



శ్రావణిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి

*sakshi chittoor 280219*

## ఎస్వీ ఇంజినీరింగ్ విద్యార్థినికి బంగారు పతకం

**మంగళం (తిరుపతి), న్యూస్‌టుడే:** తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం విద్యార్థిని పి.శ్రావణి



మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా బంగారు పతకం, ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న శ్రావణి

2017-18 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు అనంతపురం జేఎన్‌టీయూ బంగారు పతకాన్ని ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఇటీవల అనంతపురం జేఎన్‌టీయూలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటాశ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థిని బంగారుపతకంతో పాటు ధ్రువీకరణ పత్రాన్ని అందుకుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం విద్యార్థి అభినందన సభ నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎ.గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రకాష్ అంబవరం, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కల్పలతారెడ్డి విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

*eenadu chittoor dist 280219*

## ఎస్వీలో 'బంగారుతల్లి'

రేణిగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తిరుపతి–కరకంబాడీ మార్గంలో ఎస్వీఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థిని శ్రావణి ఐటీబ్రాంచ్‌లో ఉత్తమప్రతిభ కనపరచి బంగారుపతకం అందుకుని అందరిచేత బంగారుతల్లిగా కీర్తింపబడింది. 2017-18 విద్యాసంవత్సరానికిగాను జేఎన్‌టీయుసీ అనంతపురం పరిధిలో ఈ పతకాన్ని చేజిక్కించుకుంది. అనంతపురంలో జరిగిన స్నాతకోత్సవంలో ఉన్నతవిద్యాశాఖామంత్రి గంటాశ్రీనివాసరావు చేతులమీదుగా బంగారు పతకాన్ని అందుకుంది. అందుకుగాను కళాశాలలో అభినందనసభ ఏర్పాటుచేసి కళాశాల యాజమాన్యం శ్రావణిని పొగడ్తలతో ముంచెత్తారు. ప్రతిఒక్కరు శ్రావణిని ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కల్పలతారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థినిని కళాశాల చేర్మెన్ గంగిరెడ్డి, వైస్‌చేర్మెన్ ప్రకాష్‌అంబవరం, ప్రశంసించడంతోపాటు అధ్యాపకుల, ప్రిన్సిపాళ్ల ఉత్తమ తర్ఫీదువల్లే ఈఫలితం దక్కిందన్నారు.

